## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పాఠకులకు అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 96 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 22 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00





## రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

- నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు
- భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన

2 లో

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

- ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టిటిడి



(ఆకాంక్ష న్యూస్)

తిరుమల, నవంబర్ 21 : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం ఉదయమే దర్శనం చేసుకున్నా ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆలయం నుంచి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు. దారి మధ్యలో రాంభగీచ వసతిగృహం వద్ద వాహనం దిగి అక్కడి భక్తులతో మాట్లాడారు.

2 లో





## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

- ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు
- జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుం టుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు

2 లో

## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

- అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి
- సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలిన్ వ్యాఖ్య



(ఆకాంక్ష న్యూస్)

చెన్నై, నవంబర్ 21 : శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉ

2 లో

## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్21 :ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరా బాద్ చేరుకున్నారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.



## స్పోర్ట్స్ విజేతలకు సిఎం రేవంత్ అభినందనలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : 4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా,

2 లో

## అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : పదేళ్ల మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది.

2 లో

## ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

- 23న భారత్ బంద్‌కు పిలుపు
- అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల



(ఆకాంక్ష న్యూస్)

రాయపూర్, నవంబర్ 21 : మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీక రించారంటూ మావో యిస్టు పార్టీ ఆరోపిం చింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు

2 లో

## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

- డిసెంబర్‌లో చారిత్రక నాణెళిల సదస్సు
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణెళిల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణెళిల సదస్సు, సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణెళిల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణెళిల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ

2 లో

## ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపినందుకే కక్షసాధింపు

- కెటిఆర్‌పై విచారణకు అనుమతి ఇందులో భాగమే
- మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : అనునిత్యం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ సర్కారు కక్ష సాధిస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీకార రాజకీయదాడిలో భాగంగా కేటీఆర్‌పై ఈ కార్ రేస్ కేసును తెరపైకి తెచ్చాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీతో చీకట్లో చేతులు కలిపి బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నారని, ఫార్ములా ఈ కేసులో

2 లో

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

- తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ
- పలు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్దంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ

2 లో

## రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

- ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా
- సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 21 : ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం

2 లో

# ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపినందుకే కక్షసాధింపు

మొదటిపేజీ తరువాయి

చట్టపరమైన స్థిరత్వం, వాస్తవ ఆధారాలు, సాక్ష్యాలు లేవు, ఫార్ములా ఈ రేస్‌పై గతంలో లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమని కేటీఆర్ చేసిన సవాల్‌కు రేవంత్ రెడ్డి తోకముడిచాడని ఆరోపించారు.రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరిట సాగదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నిలువరించేందుకు మరోసారి ఈ–కార్ రేస్ కేసు పేరిట కుట్రలను తెరపైకి తెచ్చిందని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచిన కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుని రెండు జాతీయ పార్టీలు పని చేస్తున్నాయని ఆరోపించారు. కేటీఆర్‌ను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేకే కుట్రలకు తెగబడుతున్నాయని మాజీ మంత్రి మండిపడ్డారు.దేశంలో కాంగ్రెస్, బీజేపీలు కేంద్రంలో బద్ధ శత్రువులు కానీ, తెలంగాణలో మాత్రం వారిది అన్నదమ్ముల అనుబంధం అని అన్నారు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఎజెండా అని ఆరోపించారు. నిన్నటికి నిన్న బీహార్‌లో ఆర్జేడీని కాంగ్రెస్, బీజేపీలు కలిసి మట్టికరిపించాయని, అలాగే యూపీలో సమాజ్‌వాదీ పార్టీని, కర్ణాటకలో జేడీఎస్‌ను, ఢిల్లీలో ఆప్‌ను, మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను ఇంకా అనేక ప్రాంతీయ పార్టీలను పూర్తిగా బలహీన పరిచాయని గుర్తు చేశారు.దేశంలో యువ నాయకత్వం ఎదుగుదలను నిరోధించడమే మోదీ–బీజేపీల ఎజెండా. అందుకే అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, కేటీఆర్, ఉదయనిధి స్టాలిన్ వంటి యువ నేతలను బీజేపీ టార్గెట్ చేసిందని, ఉత్తరాదిలో అనుసరించిన వ్యూహాన్నే తెలంగాణలోనూ బీజేపీ–కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్నాయని, అందులో భాగంగానే తెలంగాణలో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకు జాతీయ స్థాయిలో బద్ధ విరోధులు ఆప్తమిత్రులు అయ్యారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బీఆర్ఎస్ నేతలపై రాజకీయ ప్రేరేపిత కేసులు పెడుతున్నారు. ఈ క్రమంలోనే ఫార్ములా ఈ– రేస్‌ను పదే పదే తెరపైకి తెస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరుతో కేసీఆర్‌ను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే రేవంత్, బీజేపీలు కలిసి మళ్లీ ఈ–కార్ రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మించి గొంతుకోసింది. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, మాటమార్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చేసింది. రాజ్యాంగబద్ధంగా కాకుండా, పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని బీసీ సమాజాన్ని తడిగుడ్డతో గొంతుకోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అటు బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష పోరాటం చేస్తున్నది. అందుకే డైవర్షన్ రాజకీయాలు, డ్రామాల పాలిటిక్స్‌కు స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ–రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ద్రోహంపై, రేవంత్ నయవంచక పాలనపై ప్రజల్లో చర్చ జరగకుండా మీడియా అటెన్షన్ మొత్తం ఈ–రేస్ చుట్టే ఉండాలని రేవంత్ కుట్రలు చేస్తున్నాడని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# హిందూ దేవతలపై రాజమౌళి వ్యాఖ్యలను ఖండించిన భారత్ సురక్ష సమితి నాయకులు



(ఆకాంక్ష న్యూస్)

జగిత్యాల, నవంబర్ 21 : సినీ దర్శకుడు రాజమౌళి హిందూ దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను భారత్ సురక్ష సమితి నాయకులు టివి ఖండించారు. విద్యానగర్ లోని తమ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ లు మాట్లాడుతూ దర్శకుడు రాజమౌళి హిందూ దేవతలపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజమౌళి ఒక ప్రముఖ దర్శకుడు సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తి సమాజానికి ఉపయోగపడే విధంగా అతని చర్యలు ఉండాలని హిందుత్వం మీద హిందూ దేవతల మీద సినిమాలు తీసి కోట్లు సంపాదిస్తున్నాడని, హిందూ సమాజం బలపడే విధంగా సినిమాలు తీయాలి కానీ హిందూ దేవతలను విమర్శించడం సరికాదని అన్నారు. గతంలో కూడా రాముని మీద కృష్ణుని మీద వాక్యాలు చేశాడని, ఇప్పుడు నాకు దేవతల మీద నమ్మకం లేదని, కోట్లాది ప్రజలు విశ్వసించే హనుమంతునిపై వ్యాఖ్యలు చేయటము హిందువుల మనోభావాలను దెబ్బతీయటమేనని అన్నారు. హిందూ దేవుళ్ళపై నమ్మకం లేనప్పుడు సినిమాలు తీయడం ఎందుకని, ఇలాంటి వాళ్లను వదిలిపెడితే హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తారని, ఇలాంటి వాళ్లను ప్రోత్సహించడం మన అవివేకమే అవుతుందని కాబట్టి ఇతడు చేసిన వారణాసి సినిమాను హిందువులందరూ కూడా బహిష్కరించి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు అరవ లక్ష్మి, సురక్ష సమితి కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, వేముల దేవరాజం, కెఆర్ కృష్ణ, బొందుకూరి శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, బాశెట్టి, నరేందుల శ్రీనివాస్, రాయికల్ రామ్ చంద్రం, సిరిపురం గంగారం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బాసెట్టి దుబ్బ రాజం తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్21 : ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచిం చారు. గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తక్షణమే వివరణ ఇవ్వాలని కోరుతూ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గురువారం మరోసారి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిశారు. ఈ నెల 23వ తేదీ లోపు ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. దీంతో వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావా లని స్పీకర్‌ను కడియం శ్రీహరి కోరారు. ఢిల్లీ నుండి రాగానే స్పీకర్‌ను దానం నాగేందర్ కలవనున్నారు. దానం నాగేందర్ మరింత సమ యం కోరుతాడా లేదా రాజీనామా చేస్తాడా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది.

# స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

మొదటిపేజీ తరువాయి

క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డీజీపీల సమావేశం

మొదటిపేజీ తరువాయి

ఒడనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగు బాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్ఐఏ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతి తదితరు లు హాజరు కానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

మొదటిపేజీ తరువాయి

రాష్టాల్లో పరిచయం అవస రం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నా యంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇంతవరకు ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికా రులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ.2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

మొదటిపేజీ తరువాయి

2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్టాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్దాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

# గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

మొదటిపేజీ తరువాయి

ఒడకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘా టించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లు లను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను గవర్నర్లు అకారణంగా, నిరవధికంగా నిలిపివేయడం తగదని, సహేతుక సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అందుకు రాజ్యాంగ సవరణ అవసరమని ఇప్పుడు సిఎం స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

# రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

మొదటిపేజీ తరువాయి

ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక, పంట బోనస్ ఇవ్వక పోవడంతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేలుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

మొదటిపేజీ తరువాయి

సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసిఆర్ హెచ్ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో డిసెంబర్ 11, 12 న రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. భారతదేశ నలుమూలల నుంచి విద్యార్థులు, స్కాలర్స్, పరిశోధకులు (రీసర్చర్స్), న్యూమిస్‌మటిక్స్ నిపుణులు పాల్గొనే ఈ సదస్సు, నాణెళిల చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాముఖ్యతపై చర్చించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డిప్యూటీ డైరెక్టర్లు డా. డి. రాములు, డా. పి. నాగరాజు పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసు పత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృత దేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్టాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

# స్పోర్ట్స్ విజేతలకు సిఎం రేవంత్ అభినందనలు

మొదటిపేజీ తరువాయి

షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్టాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్టాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు – 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .

# త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

మొదటిపేజీ తరువాయి

వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యా లయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంత మైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచా నికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి

వారికి చాక్లెట్లు కూడా పంచారు. రాష్ట్రపతి రాకతో తిరుమలలో భారీగా భద్రత కల్పించారు. ఆమెపర్యటించిన ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. రాంభగీచ సర్కిల్ వద్ద ప్రోటోకాల్ పక్కన పెట్టేసి భక్తులను పలకరించారు రాష్ట్రపతి ముర్ము.. కాన్వాయ్ నుంచి దిగి రోడ్డు పక్కన నిలిచిఉన్న భక్తులను ప్రేమగా పలకరించిన రాష్ట్రపతి.. భక్తులతో కరచాలనం చేసి చాక్లెట్స్ పంపిణీ చేశారు.. ఇక, ఊహించని ఘటనతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. అయితే, రాష్ట్రపతి అనూహ్యంగా కాన్వాయ్ దిగడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. రెండు రోజుల పర్యటన భాగంగా.. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... ఆ తర్వాత తిరుమల చేరుకుని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో బస చేశారు.. ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం



మొదటిపేజీ తరువాయి

భూము లపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.



## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

### – జిల్లా స్థాయి వ్యాస పోటీలో అగ్రస్థానం

పెద్దపల్లిటౌన్. నవంబర్ 21(ఆకాంక్ష) : శ్రీ సత్యసాయి సేవా సంస్థ నిర్వహించిన "కృతజ్ఞత ః పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశంపై వ్యాస రచన పోటీలో, గాయత్రి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థిని అమీమా తహరీమ్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా 10 సెప్టెంబర్ 2025 న నిర్వహించిన ఈ పోటీలో, అమీమా తహరీమ్ ప్రతిభను గుర్తిస్తూ, శ్రీ సత్యసాయి అచీవ్‌మెంట్ సర్టిఫికెట్ ప్రదానం చేయబడింది. ఈకార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ శ్రీ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజని దేవి, ప్రిన్సిపల్ విజయ్, మరియు వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక మరియు ఉపాధ్యాయులు ఈ విజయాన్ని అభినందిస్తూ, అమీమా తహరీమ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక పరీక్ష రుసుముల వసూళ్లపై ఏ.ఐ.ఎస్.బి ఆగ్రహం

గోదావరిఖని.నవంబర్21(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని ప్రాంతంలో కొందరు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్ణయించిన పదవ తరగతి పరీక్ష రుసుములకు అదనంగా వేల రూపాయలు వసూలు చేస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరీక్ష రుసుము పేరుతో విద్యార్థులపై అనవసర భారం మోపుతున్న ఈ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.బి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వెయ్యి రూపాయల నుంచి పదిహేను వందల రూపాయల వరకు అధిక రుసుము వసూలు చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే తనిఖీ చేసి, అధిక పరీక్ష రుసుములు తీసుకున్న పాఠశాలల అనుమతులను రద్దు చేయాలని ఆయన కోరారు. అలాగే పరీక్ష రుసుముల విషయంలో యాజమాన్యం విద్యార్థులను లేదా తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తే, బాధితులు వెంటనే మండల విద్యాశాఖాధికారి వద్ద ఫిర్యాదు చేయాలని రాంచెందర్ సూచించారు. కొందరు ప్రైవేట్ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకపోయినా భారీ మొత్తాలను వసూలు చేస్తుండటం దుర్దశకరమని ఆయన అభిప్రాయపడ్డారు. కనీస విద్యా అర్హతలేని వారిని బోధన కార్యక్రమాల్లో నియమించడం కూడా తీవ్రంగా ఖండించి, వీటిపై విద్యాశాఖ తక్షణం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

## మంథని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మండల స్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక



మంథని. నవంబర్ 21(ఆకాంక్ష) : మంథనిలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో మండల స్థాయి లోని 7 ఉన్నత పాఠశాల ల నుండి ఎంపిక కాబడిన విద్యార్థులలో మొదటి స్థానంలో మంథని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్(ఇంగ్లీష్) పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులు వి. విక్రాంత్ పదవ తరగతి, కే. మని చరణ్ 9వ తరగతి, పి. సుశ్రుత 8వ తరగతి లు ఎంపిక అయ్యారు. రెండవ స్థానంలో జడ్పి .హెచ్.ఎస్ బాయ్స్ మంథని విద్యార్థులు ఎంపిక కాగా మంథని మండల విద్యాధికారి లక్ష్మి విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి లో ఇలాంటి పరీక్షలు రాయడం వల్ల ఉత్తమ అభిరుచి తో ఉన్నత స్థాయి కి చేరుకోవచ్చని అన్నారు. ఈ పోటీలో జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం నుండి, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలుగు మీడియం నుండి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు రమేశ్, సైన్స్ ఉపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్, శ్రీకాంత్, సంతోష్,కే. శ్రీనివాస్, స్వామి, దేవేందర్, వెంకటేశ్వర్లు, రమ, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవనానికి భద్రత కల్పించండి


### – ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్



పెద్దపల్లిటౌన్,నవంబర్ 21(ఆకాంక్ష) : రాష్ట్రానికి ఆర్థిక వనరులను సమకూరుస్తున్న మత్స్యకారులను చిన్నచూపు చూడటం తగదని, మత్స్యకారుల జీవనానికి భద్రత కల్పించాలని ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పోతరేని క్రాంతి కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఉస్తేం శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ–డీ నుండి బీసీ–ఏ కేటగిరీకి మార్చాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా విన్నవిస్తున్నా ప్రభుత్వాలు తమ వినతులను నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. దాదాపు 60 లక్షల పైచిలుకు ఉన్న ముదిరాజుల ఓటు బ్యాంకును గుర్తించాలని,లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో తమ ఐక్యతను ప్రదర్శించి ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శిస్తూ, ఏడు నెలలుగా కొత్త పథకాలు ప్రవేశపెట్టక పోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అత్యవసరమైన వలలు, పడవలు, ఐస్ ఫ్యాక్టరీల ఏర్పాటు, డబ్బాలు వంటి పరికరాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. వృత్తి ప్రమాదాల బారిన పడే మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పించి, ప్రమాదం జరిగిన వెంటనే ఆ మొత్తాన్ని కుటుంబాలకు అందించాలని కోరారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని మత్స్యకారుల హక్కులను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా కారు పాకల రమేష్,ప్రణాళిక కమిటీ చైర్మన్ గా నూనె రాజేశం, పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడిగా తలారి సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు దామ సదయ్య, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొరిమి పద్మ, కొడిమ్యాల మండల అధ్యక్షురాలు తునికి వనజ, పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు తీగల ధర్మపురి, సుల్తానాబాద్ మండల ఉపాధ్యక్షుడిగా చొప్పరి సత్యపాల్‌లకు నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు.

## విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్స్ ని వెంటనే సస్పెండ్ చేయాలి

### - షెడ్యూల్డ్ కులాల & వెనుకబడిన తరగతుల వసతి గృహాలను సందర్శించాలి
### - విద్యార్థులకు మెనూ ప్రకారం, నాణ్యమైన భోజనం అందించాలి
### - ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం



గోదావరిఖని. నవంబర్ 21(ఆకాంక్ష)) :అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్స్ నీ వెంటనే సస్పెండ్ చేయాలని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని మండల పట్టణాలలోని షెడ్యూల్ కులాల %డ% వెనుకబడిన తరగతుల వసతి గృహాలలోని వార్డెన్స్ విద్యార్థులకు అందుబాటులో లేకుండా వ్యక్తిగత పనులు చేసుకుంటూ, విధులకు గైహాజరవుతున్నారని, అధికారులకు మాత్రం హాజరవుతున్నట్లు చూపించుకుంటున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించకుండా సరిపడ భోజనం పెట్టకుండా వేసినంత తినాలి అంటూ బెదిరిస్తూ, విద్యార్థుల డొక్కలను మాడుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మెనూ ప్రకారం, సరిపడు నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించాలని అడిషనల్ కలెక్టర్ ని ఆయన కోరారు. అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని, విద్యార్థుల వసతి గృహాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మామిడిపల్లి హేమంత్, గొడిసెల ప్రణీత్, కట్ల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు



వరంగల్/వర్ధన్నపేట, నవంబర్ 21 : వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామం లో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, మాజీ మార్కెట్ చైర్మన్ స్వామి రాయుడు, దేవాలయ సుధాకర్ గౌడ్, గౌ? సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు బచ్చుల వీరన్న జెండా ఆవిష్కరణ చేశారు. మత్స్యకార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సమాజ అభివృద్ధి, ఐక్యత కోసం అన్ని కుల పెద్దలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరోబార్ ముప్పిడి రమేష్, బచ్చుల స్వామి, కుక్కల అబ్బయ్య, బాబు సాయన్న, బిక్షపతి, యాకయ్య, కుల సంఘం సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఓదెల మండల గుంపుల గ్రామంలో విస్తృత వాహనాల తనిఖీ...

### – రోడ్డు భద్రత, నేర నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

ఓదెల.నవంబర్ 21(ఆకాంక్ష) : ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. గుంపుల గ్రామ కేంద్రంలో ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక చెకింగ్‌లో అనుమానాస్పద వాహనాల కదలికలు, అక్రమ రవాణా, రోడ్డు భద్రత అంశాలపై అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేశారు. పోలీసులు వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, ప్యాల్యూషన్ సర్టిఫికెట్ వంటి ముఖ్యమైన వివరాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు కొన్ని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఏఎస్ఐ రత్నాకర్ మాట్లాడుతూ, "ప్రజల భద్రతే మా ప్రధాన ధ్యేయం. రోడ్డు ప్రమాదాలు తగ్గించడంతో పాటు నేరాల నియంత్రణలో ఈ తరహా చెకింగ్‌లు చాలా కీలకం" అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చెకింగ్‌లో కానిస్టేబుళ్లు రామకృష్ణ, హరీష్ పాల్గొని వాహనాలపై సదరన్ తనిఖీలు నిర్వహించారు. అధికారులు మరికొన్ని రోజులు ఈ డ్రైవ్‌ను కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి చేరికలు



పెద్దపల్లిటౌన్,నవంబర్ 21 (ఆకాంక్ష):తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం అవుతున్న క్రమంలో,పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం ఆ పార్టీలోకి భారీగా చేరికలు నమోదయ్యాయి. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,బీసీ ఉద్యమ నాయకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీఆర్‌పీలో చేరారు. టీఆర్‌పీలో చేరిన కొత్త సభ్యులను పార్టీ సీనియర్ నాయకులు గుండేవేన స్వామి,జిల్లా అధ్యక్షులు కాసిపేట్ ఉదయ్, ప్రధాన కార్యదర్శి చల్ల సాయికృష్ణ పటేల్ సాదరంగా ఆహ్వానించారు. వారికి పార్టీ కండువాలు కప్పి,క్రియాశీలక సభ్యులుగా గుర్తింపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు, మల్లన్న పోరాటానికి ఆకర్షితులై అనేకమంది యువకులు, ప్రజాభిమానం ఉన్న నాయకులు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ విస్తరణలో భాగంగా చేరిన పలువురు నూతన కార్యకర్తలకు కీలక బాధ్యతలు అప్పగించారు. వారిలో కొందరిని తక్షణమే సోషల్ మీడియా మండలం కన్వీనర్‌గా నియమించినట్లు జిల్లా నాయకత్వం ప్రకటించింది. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను, పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. జిల్లా అధ్యక్షులు కాసిపేట్ ఉదయ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఏకైక లక్ష్యంగా అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మల్లన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని,నిస్వార్థ సేవతోనే ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అడ్లూరి గంగారాంతో పాటు పెద్ద సంఖ్యలో మండల,గ్రామ స్థాయి కార్యకర్తలు,కొత్తగా చేరిన నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టిని మళ్లించడానికే కేటీఆర్ పై అక్రమ కేసులు

## - ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## - మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి, మాజీ ఎమ్మెల్యే దాసరి



పెద్దపల్లిటౌన్. నవంబర్ 21(ఆకాంక్ష) : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులు తెలంగాణ ప్రజల దృష్టి మరల్చడానికేనని, ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాఘవపూర్ సమీపంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల దృష్టిని మరల్చడానికి కేటీఆర్ పై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రపంచవ్యాప్తంగా గర్వించే విధంగా ఫార్ములా రేస్ వన్ కేటీఆర్ తీసుకువచ్చారని, ప్రపంచ పటంలో హైదరాబాద్ పేరును ఉండేలా చేశారని, దీన్ని జీర్ణించుకోలేక బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు కేటీఆర్ పై కుట్రపన్నీ అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారనీ, దీన్ని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో తీవ్రంగా విఫలమైందని, ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోపు ఆయిలయ యాదవ్, నారాయణదాసు మారుతి, ఉప్పు రాజ్ కుమార్, అడప శ్రీనివాస్, అశోక్, బండారి ప్రవీణ్, దేవరాజు, కృష్ణవేణి, అంజలి, సరోజిని, కనక లక్ష్మి, సంధ్యారెడ్డి, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సేవామయంగా మల్క యశస్వి జన్మదిన వేడుకలు







పెద్దపల్లిబ్యూరో. నవంబర్ 21(ఆకాంక్ష) : ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్,పల్లవి స్కూల్స్ సీఈఓ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య కుమారుడు,యువ నాయకుడు మల్క యశస్వి జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలో అంబరాన్నంటాయి. బీజేపీ నాయకులు, యశస్వి సేవా సమితి సభ్యులు,ఆయన అభిమానులు కలిసి ఈ వేడుకలను అత్యంత ఘనంగా,సేవామయంగా నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో భాగంగా ముందుగా స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో బీజేపీ నాయకులు, యశస్వి సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై యశస్వి జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చేపట్టిన పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేదలకు, స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలోని విద్యార్థులకు అన్నదానం,జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ తో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ యశస్వి పటేల్ పార్టీ పునర్నిర్మాణానికి, యువతను పార్టీ వైపు నడిపించడానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని,విద్యారంగంలో సేవలు చేస్తూనే,రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండడం తమకు ఎంతో బలాన్నిస్తుందని పేర్కొన్నారు. ఆయన సేవలు పార్టీకి మరింత అవసరమని, ఆయన నాయకత్వంలో యువతకు సరైన మార్గదర్శనం లభిస్తుంది. భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, యశస్వి పటేల్‌కు బీజేపీ పార్టీ పక్షాన, అభిమానుల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు,పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యశస్వి సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడుపాయల వైపు బస్సుల సంక్షోభం...

## - భక్తులకు తీవ్ర ఇబ్బందులు





మెదక్. నవంబర్ 21(ఆకాంక్ష) : ఉమ్మడి మెదక్ జిల్లాల్లో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రంగా పేరొందిన శ్రీ ఏడుపాయల వనదుర్గ మాత దేవస్థానానికి ప్రతిరోజూ వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. కార్తీక మాసం, సెలవుదినాలు, వారాంతాలు వచ్చినప్పుడల్లా ఈ సంఖ్య మరింత పెరుగుతోంది.దాదాపు రోజుకు పదివేల మందికి పైగా భక్తులు అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండి విచ్చేస్తుండగా, సరైన బస్సు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఏడుపాయల మార్గంలో %=ఁజ% బస్సులు లేని కారణంగా భక్తులు పూర్తిగా ఆటో రిక్షాలపైనే ఆధారపడుతున్నారు. అయితే వాటి సంఖ్య తక్కువగా ఉండటంతో పాటు, నిర్దిష్ట సమయాల్లో ఆటోలు అందుబాటులో లేకపోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్టు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను మెదక్ డిపో మేనేజర్ దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లినప్పటికీ, భక్తుల విన్నపాలకు ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టమైన పరిష్కారం కనిపించలేదని స్థానికులు చెబుతున్నారు. భక్తులు, స్థానిక గ్రామస్తులు కలిసి పలుమార్లు వినతి పత్రాలు అందజేసినట్లు సమాచారం. ఈ వ్యవహారం మెదక్ ఎమ్మెల్యే దృష్టికి కూడా వెళ్లినప్పటికీ, సరైన చర్య ఇప్పటివరకు అమలు కాలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో, సాయంత్రం వేళల్లో ఆటోలు కూడా తగ్గిపోవడంతో ఆలయ దర్శనం ముగించుకుని తిరిగి వెళ్లే భక్తులు గంటల తరబడి రోడ్లపై వేచి ఉండే పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది.రాత్రి సమయాల్లో మహిళలు, పిల్లలు ఇలా రహదారులపై నిలిచిపోయే దుస్థితి ఏర్పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం ముందుకు వచ్చి రోజుకు కనీసం రెండు సార్లు అయినా మెదక్ డిపో నుండి ఏడుపాయల వరకు %=ఁజ% బస్సులు నడిపే ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు. వేలాది మంది భక్తులు ప్రతిరోజూ దర్శనం చేసుకునే ఈ పవిత్రక్షేత్రానికి సరైన రవాణా సౌకర్యం అందించడం ప్రభుత్వ ధర్మమని వారు స్పష్టం చేస్తున్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా

## ఇద్దరు అరెస్ట్, పరారీలో మరొకరు





ఓదెల. నవంబర్ 21(ఆకాంక్ష) : పోత్కపల్లి గ్రామ శివారులో గంజాయి విక్రయానికి వచ్చిన ఇద్దరు యువకులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కదిలిన మోటార్ సైకిల్‌ను ఆపగా, ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించడంతో వెంటనే పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయగా 460 గ్రాముల ఎండుగంజాయి లభ్యమైంది. గంజాయి, మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు సుల్తానాబాద్ సీఐ జి. సుబ్బారెడ్డి పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో చేపట్టిన తనిఖీల్లో ఈ పట్టివేత జరిగినట్లు తెలిపారు. నిందితుల వివరాల ప్రకారం, సిద్ధార్థ్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత రెండేళ్లుగా గంజాయి సేవించడం అలవాటై వ్యసనంగా మారింది. యువకృష్ణ ఏ బన్నీ తనకు తెలిసిన వ్యక్తుల వద్ద నుండి తక్కువ ధరకు గంజాయి తెచ్చి వీరికి అమ్మేవాడు. సిద్ధార్థ్, ప్రశాంత్ కలిసి కొంత సేవించి, మిగిలిన గంజాయిని స్కూల్, కాలేజీ విద్యార్థులకు చిన్న ప్యాకెట్ల రూపంలో అధిక ధరలకు విక్రయించేవారు. ఖర్చులకు డబ్బులు సరిపోకపోవడంతో యువకృష్ణ ద్వారా 500 గ్రాముల గంజాయిను రూ.10,000కు కొనుగోలు చేసి ఓదెల మండలంలోని విద్యార్థులకు అమ్మేందుకు బయల్దేరినట్లు విచారణలో వెల్లడైంది.గంజాయి విక్రయానికి వెళ్లే సమయంలో పోత్కపల్లి మార్కెట్ గోదాం వద్ద పోలీసులు వాహనాల తనిఖీలో వీరిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి రవాణా, విక్రయం, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితులను పట్టుకున్న ఎస్సై దీకొండ రమేష్, సిబ్బందిని సీఐ సుబ్బారెడ్డి అభినందించారు.

# నిస్సహాయ వృద్ధులకు అండగా భరోసా..

## - తండ్రి జ్ఞాపకార్థం వాకింగ్ స్టిక్స్,స్టాండ్స్ అందజేసిన మస్తాన్ కుటుంబ సభ్యులు





గోదావరిఖని. నవంబర్ 21(ఆకాంక్ష) : రామగుండం రామ్ నగర్ ఉడియాకాలనీలో శుక్రవారం స్వర్గీయ మస్తాన్ జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు, భరోసా నిర్వాహకులు నిరుపేద నిస్సహాయ వృద్ధులకు నడవడానికి సౌకర్యవంతంగా ఉండాలని వారికీ వాకింగ్ స్టిక్స్ తో పాటు వాకింగ్ స్టాండ్స్ అందజేశారు. అనంతరం మస్తాన్ కుటుంబ సభ్యులు భరోస నిర్వాహకులు మాట్లాడుతూ నాన్న నిసహాయులకు మన వంతుగా సహాయ సహకారాలు అందజేయాలని, నిస్సహాయలకు అందించే సహాయం ద్వారా వచ్చే ఆనందం వెలకట్టలేనిదని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం మా కనీస బాధ్యత అని మాట్లాడుతూ స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ కుటుంబ సభ్యులతో పాటు భరోసా నిర్వాహకులు, స్థానిక సంఘ సేవకులు పల్లికొండ రాజేష్, గున్నాల శ్రీనివాస్, జమీర్, కళాకారుడు, గాయకుడు గుర్రం అంజయ్యతో పాటు లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు : ఎంఈఓ ఏ. శ్రీనివాసరెడ్డి



హన్మకొండ, హసన్‌పర్తి, నవంబర్ 21 (ఆకాంక్ష న్యూస్): సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని హసన్‌పర్తి మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సూదిరెడ్డి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా మాట్లాడిన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి "ఉపాధ్యాయుడే విద్యార్థికి సజీవ పాఠ్యగ్రంథం. రేపటి భారత దేశానికి సంస్కారవంతమైన పౌరులను తయారు చేసే మహత్తర వృత్తి ఉపాధ్యాయ వృత్తి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు స్నేహపూర్వక భావనతో, సహానుభూతితో, నిజాయితీతో పనిచేస్తే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సూదిరెడ్డి నాగేశ్వరరావు విధి నిర్వర్తనలో చూపిన కర్తవ్య నిబద్ధత, క్రియాశీలత, విద్యార్థుల పట్ల అనురాగాన్ని ప్రశంసించారు. 36 ఏళ్లపాటు కలుషిత రహిత సేవలందించిన ఆయన గ్రామస్తులు, విద్యార్థుల ప్రేమను చూరగొన్న ఆదర్శవంతుడని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ మాట్లాడుతూ "అనాథ పిల్లలకు పండుగలకు కొత్త దుస్తులు అందిస్తూ, వారికి అండగా నిలిచిన గొప్ప మనసున్న ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు" అని అన్నారు.

# మంథని సర్వే నెంబర్ 314 కూల్చివేతపై హైకోర్టులో విచారణ

## - నాలుగు వారాలకు కేసును వాయిదా వేసిన న్యాయస్థానం.

మంథని. నవంబర్ 21(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 314 లో గత నెల 31 న జరిగిన కూల్చివేత పై కుర్ర పోచమ్మ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. భాధితురాలి రిట్ పిటిషన్ పై నేడు విచారణ జరిపి అట్టి స్థలంపై ప్రకారం మాత్రమే ముందుకు వెళ్లాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, కౌంటర్ దాఖలుకు న్యాయస్థానం కేసును నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ పిటిషన్ను హైకోర్టు సీనియర్ న్యాయవాది కొంగల మోహన్ గౌడ్ తమ వాదనలు వినిపించారు.

# రామగుండం ఇఎస్ఐ ఆసుపత్రి స్థల పరిశీలనలో ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం...

## - ఏర్పాట్లు చేయలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ..







గోదావరిఖని.నవంబర్ 21(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలో కార్మికుల ఆరోగ్య భద్రతకు కీలకంగా నిలిచే రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్న వేళ%ా% ఆ ఆసుపత్రి స్థల పరిశీలనలో ఘర్షణాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. రామగుండం ప్రాంతీయ ఈఎస్ఐ ఆసుపత్రి ప్రతిపాదిత స్థలాన్ని శుక్రవారం రాత్రి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయక పోవడం తీవ్ర వాదోపవాదాలకు దారితీసింది. ఎంపీ వంశీకృష్ణ పరిశీలనకు వస్తున్నారనే సమాచారం ఉన్నప్పటికీ, ఆ స్థలంలో విద్యుత్ వెలుతురు సహా ఏ ఒక్క సదుపాయం కూడా అందుబాటులో లేకపోవడంతో ఎంపీ తన మొబైల్ ఫోన్ లైట్ వెలుతురులోనే మొత్తం స్థలాన్ని పరిశీలించడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఎంపీ ఘాటుగా ఆక్షేపించారు.అధికారులు ఇది ప్రజాప్రతినిధులను అవమాన పరచడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైట్ వద్ద నిర్లక్ష్యంగా తీరిన మున్సిపల్ అధికారులు, ఈఎస్ఐ విభాగం సిబ్బందిపై ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ%ా%ప్రజల కోసం, కార్మికుల కోసం తీసుకొస్తున్న ఆసుపత్రి నిర్మాణంపై అధికారులు ఇలా నిర్లక్ష్యం చూపడం అసహ్యం అని ఒక ప్రజాప్రతినిధి వస్తున్నాడంటే కనీస ఏర్పాట్లు చేయాలి. ఇది విధి నిర్వాహకుల వైఫల్యం అని మండిపడ్డారు.ఎంపీ ఈ వ్యాఖ్యలతో స్థలంపై ఇప్పటికే ఉన్న ఉద్రిక్తత మరింత వేడెక్కింది. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, తమ ఎంపీని అవమాన పరిచారని ఆరోపిస్తూ మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీతో పాటు ఈఎస్ఐ అధికారులపై గట్టిగా నినాదాలు చేశారు.

**కేంద్ర మంత్రితో చర్చల ఫలితమే ః ఈఎస్ఐ ఆసుపత్రి స్థలం**

గత సంవత్సరకాలంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను పలుమార్లు భేటీ కావడం, రామగుండం ప్రాంతంలో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న డిమాండ్లను నిరంతరం మండిపెట్టడం వంశీకృష్ణ చేసిన కృషి. ఈ చర్చల ఫలితంగానే రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్రం అధికారికంగా స్థలాన్ని కేటాయించిన విషయం తెలిసిందే.ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన తదుపరి పనులను వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతో ఎంపీ ఈరోజు స్థలాన్ని పరిశీలించేందుకు రాగా%ా% అధికారుల నిర్లక్ష్యం మొత్తం పర్యటనను హైలైట్ చేసింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా కార్మికుల కోసం ఆసుపత్రి తీసుకొస్తానని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.స్థల పరిశీలన అనంతరం ఎంపీ మాట్లాడుతూ%ా%రామగుండం, గోదావరీఘాట్, పాత రామగుండం ప్రాంతాల్లో కార్మికుల సంఖ్య భారీగా ఉంది. వారి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం ఈ ఆసుపత్రి కీలకం. ఎవరు అడ్డంకులు పెట్టినా%ా% ఈ ఆసుపత్రిని తప్పక నిర్మింపజేస్తానని స్పష్టం చేశారు.ఎంపీ పర్యటనలో ఏర్పాట్లు చేయకపోవడం పట్ల కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధికారులు కొంతసేపు స్థలానికి దూరంగా నిలిచి పరిస్థితిని గమనించడంతో అక్కడ ఉద్రిక్తత పెరిగింది. రామగుండం ప్రాంతంలో కార్మికుల సంక్షేమం కోసం ఎంతో కీలకమైన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి తొలి అడుగుగా జరిగిన ఈ స్థల పరిశీలన%ా% అధికారుల నిర్లక్ష్యంతో వివాదాస్పదంగా మారింది. అయినప్పటికీ ప్రాజెక్టుపై ఎంపీ వంశీకృష్ణ దృఢ సంకల్పంతో ఉన్నట్లు స్పష్టమైంది.

# కొలనూరు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలి

## -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు స్థానిక నాయకుల వినతిపత్రం...



ఓదెల.నవంబర్ 21(ఆకాంక్ష) : పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజా రవాణా సౌకర్యాల అభివృద్ధికి సంబంధించిన ముఖ్య వేడుకగా, కొలనూరు రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపేలా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ మరోసారి ఉత్కంఠ రేపింది. శుక్రవారం రాత్రి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసిన స్థానిక నాయకులు, సమస్యలపై సమగ్ర వివరాలతో వినతిపత్రాన్ని సమర్పించారు.ఓదెల, పెద్దపల్లి సుల్తానాబాద్,కాల్వశ్రీరాంపూర్ మండలాల మధ్య కీలక జంక్షన్‌గా ఉన్న కొలనూరు స్టేషన్‌లో కాగజ్‌నగర్, హాజీపూర్ మార్గాలపై నడిచే ప్రధాన రైళ్లు, అలాగే తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ కల్పిస్తే వేలాది మంది ప్రయాణికులకు విశేషంగా ఉపయోగ పడుతుందని నాయకులు వివరించారు. కొలనూరులో రైలు ఆగితే పలు గ్రామాల ప్రజలకు సమయానుకూల ప్రయాణ సౌకర్యం కలుగుతుందని, ప్రత్యేకంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపార వేత్తలు లాభపడతారని పేర్కొన్నారు. అలాగే కొలనూరు రైల్వే గేట్ సమీపంలోని మోరి (అండర్ బ్రిడ్జ్) ద్వారా వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని కూడా నాయకులు కోరారు. ప్రస్తుతం వాహన దారులు కిలోమీటర్ల మేర చుట్టుపక్కల మార్గాలను వాడాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ఇంధనం వృథా అవుతోందని సూచించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎంపీ వంశీకృష్ణ సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ అనుమాస శ్రీనివాస్ (జీన్స్), కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్, మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, నాయకులు దొడ్డే శంకర్, సాతురి రవి, ఓయూ జేఏసీ నాయకుడు జక్కుల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

## ములుగు గడిగడ్డలో చలి తీవ్రత దృష్ట్యా సేవా కార్యక్రమం



ములుగు జిల్లా, నవంబర్ 21, (ఆకాంక్ష న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డలో గురువారం వృద్ధులు, వికలాంగుల సంక్షేమార్థం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్లపెల్లి సుభద్రక్క అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన వారికి దుప్పట్లు అందిస్తూ మానవతా సేవను కొనసాగిస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు రెడ్డి మల్ల సుభద్రగారి కుమారుడు రెడ్డి మల్ల నేతాజీ దుప్పట్లను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు గారు, కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క గారి కుమారుడు కుంజ సూర్య గారు హాజరయ్యారు. వీరి చేతుల మీదగా వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ జరిపారు. ఈ సందర్భంగా కుంజ సూర్య మాట్లాడుతూ ః "చలి తీవ్రత పెరుగుతున్న ఈ సమయంలో వృద్ధులు, వికలాంగులను జాగ్రత్తగా చూసుకోవాలి. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం," అని పేర్కొన్నారు. అలాగే తన వంతుగా అదే రోజు అమ్మ ఫౌండేషన్‌కు 100 దుప్పట్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. వృద్ధులను తమ పిల్లలు సకాలంలో పరామర్శించి, ప్రేమతో చూసుకోవాలని ఆయన సూచించారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్లపెల్లి సుభద్రక్కను, ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ః "స్వంత ఇల్లు కూడా లేకపోయినా, సుభద్రక్క వృద్ధులు, వితంతువులు, అనాధలు, వికలాంగుల కోసం కష్టపడటం గొప్ప సేవ భావన," అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దొనికల రామన్న గౌడ్, గడ్డమీది రమేష్, పాస్టర్ కాకి అశోక్, రేలా విజయ్, శానబోయిన అశోకు, కవిత, రషీద్, సమ్మన్న, రహమత్ తదితరులు పాల్గొన్నారు.మొత్తం 50 మంది వృద్ధులు మరియు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

# హన్మకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




హన్మకొండ, నవంబర్ 21(ఆకాంక్ష న్యూస్): హన్మకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు సమగ్ర ఆరోగ్య సేవలను ఈ కార్యక్రమం ద్వారా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు. ఆయనతో పాటు డిప్యూటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్ సాకవర్ మరియు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ "పోలీస్ సిబ్బందిపై భారీ భాధ్యత ఉండే కారణంగా ఆరోగ్యం పరిరక్షించుకోవడం అత్యంత కీలకం. పోలీస్ కుటుంబాలకు అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్స్‌కు ధన్యవాదాలు" అంటూ మెడికవర్ వైద్య బృందాన్ని ప్రత్యేకంగా సన్మానించారు.ఈ వైద్య శిబిరంలో మెడికవర్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు: సీనియర్ కార్డియాలజిస్ట్ డా. సంతోష్ మొడాని డా. షఫీ, నెఫ్రాలజిస్ట్ డా. శ్రావణ్ కుమార్ జోగు, న్యూరో ఫిజిషియన్ డా. ప్రియాంక, జనరల్ ఫిజిషియన్ డా. అరుణ్ కుమార్, డా. గిరీశ్ లోయా,ఆర్థోపెడిక్ నిపుణులు డా. నవీన్ కుమార్, డా. రత్న కార్తిక్ రెడ్డి, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. వెంకటేశ్వర్ రావు, సీనియర్ గైనకాలజిస్ట్ డా. కస్తూరి ప్రమీల, డా. అమతుల్ హఫ్సా శిబిరానికి మంచి స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలను వినియోగించుకున్నారు.ఈకార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ నమ్రత కుబైర్, అ జి ఎం హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు

## గ్రోమోర్ కేంద్రం వద్ద బారులు తీరిన రైతులు





జనగామ జిల్లా/పాలకుర్తి, నవంబర్ 21 (ఆకాంక్ష న్యూస్): పాలకుర్తి మండలంలో మరోసారి యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం తరచూ "యూరియా కొరత లేదు%ా% సరిపడా నిల్వ ఉంది" అని చెప్పినా, గ్రామాల్లో మాత్రం రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాలకుర్తి మన గ్రోమోర్ కేంద్రం వద్ద గురువారం పెద్ద సంఖ్యలో రైతులు క్యూలైన్లలో నిలబడి యూరియా కోసం నిరీక్షించారు. గోదాముల్లో యూరియా సరిపడా ఉన్నప్పటికీ గ్రామాలకు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతుందో అధికారులు సమాధానం చెప్పాలంటూ రైతులు ప్రశ్నించారు. యూరియా వస్తుందంటే చాలు వృద్ధులు కూడా గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి కష్టాలను ఎదుర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వానకాలంలో ఆలస్యంగా ఎరువు అందడంతో నష్టపోయామని, యాసింగ్ కాలంలోనైనా సమయానికి ఎరువు అందించాలని కోరారు.

# వాజేడు మండలంలో చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా

## – విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేత




ములుగు జిల్లా/ వాజేడు, నవంబర్ 21(ఆకాంక్ష న్యూస్): వాజేడు మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగారం విద్యాలయంలో సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు - 2025ను నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులకు మండల కేంద్రంలో పోటీలు నిర్వహించి ఫలితాల అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ పాఠశాలల విభాగంలో కె. అక్షిత, సి. హెచ్. మహేష్ ంప్రథమ స్థానం డి. రాణా ప్రతాప్, పి. దుర్గాశ్రీ ంద్వితీయ స్థానం. ఆశ్రమ పాఠశాలల విభాగంలో ఎ.హెచ్.ఎస్ పేరూరు ః పి. ఉదయ్ కుమార్, జె. సాత్విక్ ః ప్రథమ స్థానం ఎ.జి.హెచ్.ఎస్ ః టి. జ్యోశ్నవి, కె. తన్మయ శ్రీ ః ద్వితీయ స్థానం ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, శాస్త్రీయ విజ్ఞానాన్ని నిత్యం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

# గీతా కార్మికుల సమస్యలపై తెలంగాణ గౌడ సంఘం మెమోరాండం




వరంగల్ జిల్లా, నవంబర్ 21 (ఆకాంక్ష న్యూస్): గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ, తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం శుక్రవారం జిల్లా ఆబ్కారి %ౖ% ప్రొహిబిషన్ శాఖ జిల్లా సూపరింటెండెంట్, అలాగే జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని కలిసి మెమోరాండం సమర్పించింది. పల్లె లక్ష్మణ్ గౌడ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గీతా కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. ప్రధానంగా, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా మొత్తాలను తక్షణ చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత చెట్లు ఎక్కే ప్రతి గీతా కార్మికుడికి సభ్యత్వాలు వెంటనే జారీ చేయాలని, ప్రతి గౌడ సొసైటీలో కార్మిక భద్రత కోసం అవసరమైన సేఫ్టీ మోకులు అందించాలని కోరారు. తాటి చెట్లు, ఈత చెట్లను అక్రమంగా నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ప్రతినిధులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి గౌడ సొసైటీకి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి కొనివ్వాలని కూడా పేర్కొన్నారు. తాటి చెట్టు పై నుండి పడి మరణించిన లేదా వికలాంగులైన కార్మికులకు బీసీ వెల్ఫేర్ శాఖ అందించే 25 వేల రూపాయలు, 15 వేల రూపాయల భృతిని కూడా పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, ఉమ్మడి జిల్లా యువజన గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల సూరజ్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, రంగు కుమార్ గౌడ్, పంతంగి నరసయ్య గౌడ్, వేముల రాజు గౌడ్, పూజారి రఘు గౌడ్, గడ్డమీది రమేష్ గౌడ్, నాళం సంపత్ గౌడ్, పాలె రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో పాటు శాస్త్రీయ ప్రయోజనాలు గల కార్తీక మాసం


## వేద పండితులు జయంతి విజయ్ కుమార్

హన్మకొండ/ హాసన్ పర్తి నవంబర్ 21 (ఆకాంక్ష న్యూస్): పవిత్ర కార్తీక మాసం ముగిసిన నేపథ్యంలో భక్తులు శుక్రవారం పోలి స్వర్గం పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. నెల రోజులపాటు దేశవ్యాప్తంగా శివాలయాలలో దీపారాధనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు సాగగా నదీ స్నానాలు, ఉపవాసాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పంచరామాలయాలు సహా పుణ్యక్షేత్రాల్లో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. ఈ సందర్భంగా వేద పండితులు జయంతి విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్తీక మాసం ఆధ్యాత్మికతతో పాటు శాస్త్రీయ పరంగా కూడా ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. వాతావరణం చల్లబడే ఈ కాలంలో శరీర రోగనిరోధక శక్తి తగ్గే అవకాశం ఉన్నందున నదీ స్నానం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, చర్మ



సంబంధ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. అలాగే నువ్వుల నూనె, నెయ్యి దీపాల వెలుగు గృహవాతావరణంలో గాలి శుద్ధి చేస్తుంది. పురుగుమందుల్లా పనిచేస్తుంది. ఉపవాసం వల్ల జీర్ణ సంబంధ వ్యాధులు తగ్గుతాయి. శరీర టాక్సిన్లు తొలగి ఆరోగ్యం మెరుగవుతుంది. దీపారాధన, ధ్యానం, శ్లోకాలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. 30 వత్తులతో పోలి స్వర్గం రోజున దీపారాధన చేయడం విశేష పుణ్యఫలాన్ని కలిగిస్తుందని భక్తుల విశ్వాసాన్ని వివరించారు.కార్తీక దీపారాధన ముగిసినప్పటికీ పోలి స్వర్గం పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.

# అర్ధరాత్రి చిన్నారి ప్రాణానికి రక్తదానం చేసిన ప్రభుత్వ ఉద్యోగి




వరంగల్ , నవంబర్ 21(ఆకాంక్ష న్యూస్): రంగంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న జూపల్లి వెంకట రంగారావు గారు అర్ధరాత్రి అత్యవసర రక్తదానం చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. మూడురోజుల చిన్నారి ప్రాణం కోసం అరుదైన %ూ%-నెగిటివ్ రక్తం అవసరమైందన్న సమాచారం అందడంతో వెంటనే స్పందించి, రాత్రి 12 గంటలకు బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు. మంగపేట మండలం రాజుపేటకు చెందిన సౌజన్య%-%సురేష్ దంపతుల 3 రోజుల పాపకు రక్తం అత్యవసరమైందని యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యుడు గజ్జెల సుమన్ గ్రూపుల్లో సందేశం షేర్ చేశారు. ఆ మెసేజ్‌ను గమనించిన పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగి, ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు మునిగాల రాము తన స్టేటస్‌లో పోస్టు చేయగా, రంగారావు తక్షణమే ముందుకొచ్చారు. రక్తదాన అనంతరం రంగారావు మాట్లాడుతూ, “18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు రక్తదానం చేయడం మన బాధ్యతగా భావించాలి. ఒక చిన్నారి ప్రాణానికి రక్తం అందించడం కన్నా గొప్ప పుణ్యం లేదు” అని అన్నారు. చిన్నారి తల్లిదండ్రులు రక్షణకు సహకరించిన రంగారావు, రాము, సుమన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, పాలకుర్తి విష్ణు, ఎస్.కె. ముస్తఫా, పులి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మైనారిటీ స్కూల్‌కు మహేశ్వరం భూములు ఎందుకు? - శ్రీరాములు అందెల ప్రశ్న

## - సబితా ఇంద్రారెడ్డితో కాంగ్రెస్ పాలనలో మహేశ్వరం మరో పాతబస్తీలా మారుతోంది



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం, నవంబర్ 21 (ఆకాంక్ష న్యూస్): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో 50 ఎకరాల భూమిపై హైదరాబాద్ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ పాఠశాల నిర్మాణం చేపట్టడంపై బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీరాములు గురువారం అక్కడి ప్రాంతాన్ని సందర్శించారు. ముందుగా సీతారామచంద్రస్వామి ఆలయం, పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయం, రంగనాయకుల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత విలేకరులతో మాట్లాడుతూ “మహేశ్వరం నియోజకవర్గ భూములపై హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనారిటీ స్కూల్ ఎందుకు? దేవాలయాల భూములు ఉన్న ప్రదేశంలో ఈ నిర్మాణం చేయడమేమిటి?” అని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ను ప్రశ్నించారు.అలాగే మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో చాలానే ప్రభుత్వ భూములు ఉన్నాయని అవి వదిలి మహేశ్వరంలో స్కూల్ నిర్మాణం ఎందుకు? దీని వెనుక ఎవరి ప్రయోజనాలు? అని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయ భూముల రక్షణలో ప్రభుత్వం విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయానికి ఇప్పటికీ సరైన రహదారులు లేవని గుర్తు చేశారు. “హామీ చేసిన అభివృద్ధి పనులు మధ్యలోనే ఆపేసి, ఓటుబ్యాంకు రాజకీయాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైపోయాయి. మహేశ్వరం ప్రజలపై ఇది అన్యాయం. మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం ఏ విధంగానూ అనుమతించము” అని హెచ్చరించారు. స్థానిక ప్రజల అభ్యంతరాలను విని, “దేవాలయ భూముల రక్షణ కోసం జరిగే పోరాటంలో వెనక్కి తగ్గే ప్రశ్నే లేదు. ఇది నియోజకవర్గ గౌరవానికి సంబంధించిన విషయం” అంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, పేరామోని నరేష్ యాదవ్, వేణు గౌడ్, హిందూ సంఘాల నాయకులు, బీజేవైఎం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండేళ్లుగా మల్లంపల్లి మండలం కాగితాల మీదే : కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా/ మల్లంపల్లి, నవంబర్ 21 (ఆకాంక్ష న్యూస్): మల్లంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ (బీఆర్ఎస్) ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆకాంక్షలతో, స్థానిక ప్రజల డిమాండ్ మేరకు కేసీఆర్ ప్రభుత్వం మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా మండలం కేవలం కాగితాల పరిమితిలోనే ఉందని మండిపడ్డారు. మండలం నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికీ ఇన్‌చార్జి ఎమ్మార్వో వ్యవహరిస్తున్నారు. రిజిస్ట్రేషన్లు ములుగులోనే జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ స్థాపన జరగలేదు. మండలానికి సంబంధించిన సేవలన్నీ లేక ప్రజలు ప్రతీ పని కోసం ములుగు వెళ్లాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కుట్ర చేస్తోంది అంటూ విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, అమల్లోకి తెచ్చకముందే ఎన్నికల వాగ్దానాలతో ముందుకు వస్తున్నారని మండిపడ్డారు. ములుగు అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ వాదనలను నిరాకరిస్తూ రెండు సంవత్సరాల్లో చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. రామప్ప దేవాలయాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టింది టిఆర్ఎస్ ప్రభుత్వం.మెడికల్ కాలేజీని ములుగుకు తీసుకొచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రోడ్లు,పర్యాటకరంగ అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలోనే జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిదార్ల సంతోష్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్, మాజీ సర్పంచ్ చంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చాతల్ల కుటుంబాన్ని ఆత్మీయంగా పరామర్శించిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్





హన్మకొండ/ హసన్పర్తి, నవంబర్ 21 (ఆకాంక్ష న్యూస్): భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం పెంబర్తి గ్రామం వెళ్లి చాతల్ల కుటుంబాన్ని ఆత్మీయంగా పరామర్శించారు. వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు చాతల్ల వేణుగోపాల్, స్వేరోస్ ఇంటర్నేషనల్ కో%-%కన్వీనర్ చాతల్ల సదానందం తల్లి ఉపేంద్ర ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకుని, వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, “స్వేరోస్ పలకరింపు పేరుతో మజ్జిగ, పండ్లతో కడుపు సల్ల చేయడం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచిని వ్యాప్తిచేస్తాయి. బాధలో ఉన్న ఈ కుటుంబానికి మేము అండగా ఉంటాం” అని ఇద్దరూ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ హసన్పర్తి మండల అధ్యక్షులు బండి రజని కుమార్, కల్వల సుదర్శన్, మంద శ్యామ్, స్వేరోస్ నాయకులు పుల్ల కిషన్, శిరీష, చింత సదానందం, శనిగరపు శ్రీనివాస్, అమ్మఒడి శ్యామల, మంద మనోజ్, తెల్లూరి సురేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం





## చియా , సబ్జా..సమ్మర్ లో ఏది తీసుకోవడం ఉత్తమం?

సాధారణంగా ఎండాకాలం వచ్చిందంటే చాలు వేడి కారణంగా శీరరం డీహైడ్రేట్ అవడం(శరీరంలో నీటి శాతం లేకపోవడం),నీరసం రావడం వంటి సమస్యలు స్టార్ట్ అవుతుంటాయి. ఈ సీజన్ లో శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్ గా ఉంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకోసం మీ ఆహారంలో చియాసీడ్స్, సబ్జా గింజలు వంటి ప్రత్యేకమైన సూపర్ ఫుడ్స్ ని చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు. చియా సీడ్స్, సబ్జా గింజలు రోండూ చూడటానికి ఒకేలా ఉంటాయి కానీ వాటిలో పోషకాలు,ఆరోగ్య ప్రనయోజనాలు మాత్రం వేర్వేరుగా ఉంటాయి. అయితే సమ్మర్ సీజన్ లో ఆరోగ్యానికి ఏది ఎక్కువగా మేలు చేస్తుందో ఇప్పుడు చూద్దాం. చియా గింజలతో ఆరోగ్య ప్రయోజనాలు చియా గింజల్లో ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్ ,యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి నీటిని పీల్చుకొని జెల్ మాదిరి మారతాయి. దీనిని తీసుకోవడం వల్ల కండునిండిన భావన కలుగుతుంది..దీంతో అతిగా తినడం తగ్గిపోయి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరానికి అవసరమైన శక్తిని అందించి నీరసం రాకుండా కాపాడతాయి. రక్తంలో షుగర్ లెవల్స్ ని స్థిరీకరించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చియా గింజలను నీటిలో నానబెట్టి,జ్యూసులు లేదా పెరుగులో కలిపి తీసుకోవచ్చు.

సబ్జా గింజలతో లభించే ప్రయోజనాలు సబ్జా గింజలు శరీరాన్ని చల్లబర్చే గుణాలను కలిగి ఉంటాయి. వీటిలో ఐరన్, ఫైబర్, మెగ్నీసియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. సబ్జా గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గి డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. మలబద్ధకం సమస్యను తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపర్చడంలో కూడా సబ్జా గింజలు సహాయపడతాయి. సబ్జా గింజలను నీళ్లల్లో నానబెట్టి, నిమ్మరసం, మజ్జిగ, ఫలూదా వంటి చల్లని డ్రింక్స్ లో కలుపుకొని తాగొచ్చు. షుగర్ పేషెంట్లకు కూడా సబ్జా గింజలను తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

సమ్మర్ లో ఏది ఎక్కువ మేలు చేస్తుంది సబ్జా గింజలు, చియా గింజలు రెండూ ఆరోగ్యానికి అనేకరకాలుగా ప్రయోజనాలు అందించేవే అయినప్పటికీ సమ్మర్ లో సబ్జా గింజలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. ఎందుకంటే సబ్జా గింజలు శరీరాన్ని సహజంగా చల్లబరుస్తాయి. ఇవి శరీరానికి త్వరగా నీటిని అందించి డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడతాయి. సబ్జా గింజల ఈ ప్రత్యేక లక్షణాల కారణంగా సమ్మర్ లో దీనిని తీసుకోవడం ఉత్తమంగా ఉంటుంది. త్వరగా శరీరానికి హైడ్రేషన్ అందించే సామర్థ్యం ఉంటుంది కాబట్టి వీటిని ఎండాకాలంలో తీసుకోవడం చాలా చాలామందిదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే సమ్మర్ లో అప్పుడప్పుడూ చియా విత్తనాలను కూడా తీసుకోవడం కూడా మంచిదని తెలిపారు.

## సమ్మర్ స్పెషల్ డ్రింక్..
### మ్యాంగో ఫ్రూటీని ఇంట్లోనే ఈజీగా ఎలా చేసుకోవచ్చో చూడండి




సమ్మర్ లో ఎండల దెబ్బకి చల్లగా ఏదైనా తాగాలని అనిపించడం సహజం. వేసవికాలంలో సాధారణంగా రోడ్డుమీద వెళ్తూ ఏదైనా షాపు దగ్గర ఆగినప్పుడో లేదా ఏదైనా స్టోర్ కి వెళ్లినప్పుడు అక్కడ ఫ్రిడ్జ్ లలో కనిపించే ఫ్యాకెట్ మ్యాంగో ఫ్రూటీ తాగుతుంటారు చాలామంది. చిన్నపిల్లలు అయితే ఎక్కువగా వీటిని ఇష్టపడుతుంటారు. అయితే ఫ్యాకేజ్డ్ ఫ్రూటీ కన్నా ఇంట్లోనే దానిని మించిన టేస్ట్ తో నేచురల్ మ్యాంగో ఫ్రూటీని నిమిషాల్లో తయారుచేసుకోవచ్చు. ఇంట్లోనే టేస్టీ మ్యాంగో ఫ్రూటీని తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇప్పుడు చూద్దాం.

హోంమేడ్ మ్యాంగో ఫ్రూటీ తయారీకి కావలసిన పదార్థాలు - పండిన మామిడికాయ -తోతాపురి మామిడికాయ -చక్కెర -నీళ్లు - మ్యాంగో ఎసెన్స్.


మ్యాంగో ఫ్రూటీ తయారీ విధానం -ముందుగా రెండు పండిన మామిడిపండ్లను చెక్కు తీసి ముక్కలుగా కట్ చేసుకొని వాటిని ఓ బౌల్ లో వేసి పక్కనపెట్టుకోవాలి. -ఇప్పుడు ఉప్పు కారం అద్దుకొని తినే తోతాపురి మామడికాయను ఒకదాన్ని తీసుకొని దాని చెక్కు తీసి ముక్కలుగా కట్ చేసుకోండి. -ఇప్పుడు ఓ కుక్కర్ లో మొత్తం మామిడికాయల ముక్కలు, 1 కప్పు చక్కెర, 1 లీటర్ నీళ్లు పోసి మూతపెట్టండి. -కుక్కర్ ని స్టవ్ మీద పెట్టి మీడియం మంటమీద 5 విజిల్స్ వచ్చేదాకా ఉడకనివ్వాలి. -స్టీమ్ పోయిన తర్వాత ఉడికిన మామిడిముక్కలను మెత్తగా గ్రైండ్ చేయాలి.

-తర్వాత జల్లెడలో దీనిని పోసి వడగట్టి తీసుకోవాలి. పిప్పిని పడేయాలి. ఇప్పుడు ఓసారి తీపి చెక్ చేసుకొని కావాలనుకుంటే పొడి చేసిన పంచదారను వేసి బాగా కలపండి. -తర్వాత అందులో 5 బొట్లు మ్యాంగో ఎసెన్స్ ఇందులో వేసి కలపాలి. -తర్వాత అందులో అరలీటరు దాకా నీళ్లు పోసి చిక్కదనాన్ని అడ్జెస్ట్ చేసుకోండి. అంతే మ్యాంగో ఫ్రూటీ రెడీ. దీనిని కనీసం నాలుగు గంటలు చల్లార్చి తర్వాత తాగితే అద్భుతంగా ఉంటుంది.

ఆరోగ్య ప్రయోజనాలు మ్యాంగో ఫ్రూటీ వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది,డీహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది..ఇది జీర్ణక్రియను మెరుగుపర్చడంలో,ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడుతంది. ఇందులో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఏ చర్మ ఆరోగ్యాన్ని,కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులోని పొటాషియం రక్తపోటుని నియంత్రిస్తుంది,గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అయితే మ్యాంగో ఫ్రూటీని మితంగా తాగడం మంచిది. ఇందులో చక్కెర శాతం ఎక్కువ ఉంటుంది కాబట్టి షుగర్ వ్యాధి ఉన్నోళ్లు దీనిని తాగే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.




## అమెరికన్ చాప్ సుయ్ ఎప్పుడైనా తిన్నారా?




సాధారణంగా సాయంత్రం అయితే మనదేశంలో చాలామంది తినే స్నాన్ ఐటమ్స్ లో నూడిల్స్ ఒకటి. అయితే నూడిల్స్ తో తయారుచేసే అమెరికన్ చాప్ సుయ్ ఎప్పుడైనా తిన్నారా? పెద్ద పెద్ద రెస్టారెంట్లలో దొరికి ఈ అమెరికన్ చాప్ సుయ్ ను టేస్ట్ చేయాలంటే భారీగా ఖర్చుపెట్టాల్సిందే. అయితే చాలా తక్కువ ఖర్చుతో దీనిని ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోవచ్చు. దీనిని చేయడానికి పెద్ద సమయం కూడా పట్టదు. రెస్టారెంట్ స్టైల్ లో అమెరికన్ చాప్ సుయ్ ని ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

అమెరికన్ చాప్ సుయ్ తయారీకి కావలసిన పదార్థాలు -రోల్ నూడిల్స్ -ఆయిల్ -మొక్క జొన్న పిండి -మైదా పిండి -వెల్లుల్లి తరుగు -స్ప్రింగ్ ఆనియన్స్ తరుగు -ఉల్లిపాయ -క్యాబేజీ రేకులు - క్యాప్సికమ్ -టమాటో కెచప్ -రెడ్ చిల్లీ సాస్ -వెనిగర్ -డార్క్ సోయా సాస్ -క్యారెట్ ముక్కలు -రోజ్మేరీ పొడి -వైట్ పెప్పర్ పొడి -మిరియాల పొడి -నీళ్లు.

అమెరికన్ వెజ్ చాప్ సుయ్ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో కొంచెం నీళ్లు,ఉప్పు వేసి మరగనివ్వాలి. -తర్వాత అందులో ఓ చిన్న రోల్ నూడిల్స్ ని వేసి అవి 80 శాతం వరకు ఉడికించుకోవాలి. -80 శాతం ఉడికిన నూడిల్స్ ని ఓ ప్లేట్ లోకి తీసి పెట్టుకోండి. దానిమీద ఓ టీస్పూన్ ఆయిల్ చల్లినట్లు వేసి నూడిల్స్ ను పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత నూడిల్స్ మీద 1 టేబుల్ స్పూన్ మైదా చల్లుకొని చేతితో బాగా కలపండి. -తర్వాత స్టవ్ మీద బాండీలో ఆయిల్ వేడి చెయ్యాలి. ఆయిల్ వేడయ్యాక అందులో ప్లేట్ లో పక్కన ఉంచిన నూడిల్స్ ను కారప్పూస చుట్టులా చుడుతూ వేయాలి. -మీడియం మంట మీద క్రిస్పీగా లేత బంగారు గోధుమరంగులోకి వచ్చేదాకా ఫ్రై చేశాక దానిని ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి.

-ఇప్పుడు స్టవ్ మీద బాండీలో 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేడి చేసి అందులో 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి తరుగు, 2 టేబుల్ స్పూన్ల స్ప్రింగ్ ఆనియన్స్ తరుగు వేసి పెద్ద మంట మీద వెల్లుల్లి బంగారు గోధుమరంగులోకి వచ్చేదాకా ఫ్రై చెయ్యాలి. -తర్వాత అందులో సగం క్యారెట్ ముక్కలు, సగం ఉల్లిపాయల రేకులు, అరకప్పు క్యాబేజి రేకులు, అరకప్పు ఎర్ర,పచ్చ,పసుపు క్యాప్సికమ్ ముక్కలు వేసి పెద్ద మంట మీద 2 నిమిషాలు వేయించాలి. -తర్వాత అందులో 3 టేబుల్ స్పూన్ల టమాటో కెచప్, 1 టేబుల్ స్పూన్ రెడ్ చిల్లీ సాస్, 1 టీస్పూన్ డార్క్ సోయా సాస్, 1 టీస్పూన్ వెనిగర్ వేసి ఒక నిమిషం పాటు బాగా ఫ్రై చెయ్యండి. -తర్వాత అందులో 350 %ఎశ్రీ% నీరు పోసి పెద్ద మంట మీద ఉడకనివ్వాలి. -ఉడుకుతున్నప్పుడే అందులో చాలా కొద్దిగా ఉప్పు, 1 టీస్పూన్ రోజ్మేరీ పొడి, 1 టీస్పూన్ వైట్ పెప్పర్ పౌడర్, అర టీస్పూన్ మిరియాల పొడి వేసి 2 నిమిషాలపాటు హై ఫ్లేమ్ మీద ఉడికించాలి. -తర్వాత ఓ చిన్న కప్పులో 1 టేబుల్ స్పూన్ మొక్కజొన్న పిండి,పావుకప్పు నీళ్లు పోసి ఉండలు లేకుండా బాగా కలిపి ఆ మిశ్రం మొత్తాన్ని స్టవ్ మీద పాన్ లో కొద్ది కొద్దిగా కలుపుతూ పోయాలి. 1 నిమిషం తర్వాత స్టవ్ మీదనుంచి పాన్ దించేయాలి. -ఇప్పుడు వేయించి ప్లేట్ లో ఉంచిన నూడిల్స్ సగం మునిగేదాకా ఈ సాస్ మిశ్రమం పోస్తే తినడానికి అమెరికన్ చాప్ సుయ్ రెడీ.

## పెళ్లిళ్ల స్పెషల్ పనసకాయ బిర్యానీ



పనసకాయ బిర్యానీ తయారీకి కావలసిన పదార్థాలు - పనసకాయ ముక్కలు -అల్లం -వెల్లుల్లి -మిరియాలు -ధనియాలు -సోంపు -బిర్యానీ ఆకు -అనాస పువ్వు -జాపత్రి.


-జీలకర్ర -యాలకలు -లవంగాలు -దాల్చిన చెక్క -పత్తర్ పూల్ -ఆయిల్ -బాస్మతి బియ్యం -టమాటో -పచ్చిమిర్చి -ఉల్లిపాయ -స్టార్ అనాస -పుదీనా -కొత్తిమీర -పెరుగు -పాలు -నిమ్మరసం -బాస్మతి బియ్యం -నెయ్యి.

పనసకాయ బిర్యానీ తయారీ విధానం -ముందుగా పచ్చి పనసకాయ ముక్కలను మజ్జిగలో రాత్రంతా నాననెట్టాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ లేదా మూకుడు పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ మిరియాలు, 1 టేబుల్ స్పూన్ ధనియాలు, 1 టేబుల్ స్పూన్ సోంపు, 1 బిర్యానీ ఆకు, 2 అనాస పువ్వులు, 1 జాపత్రి, 1 టేబుల్ స్పూన్ జీలకర్ర 7 యాలకలు, 8 లవంగాలు,1 ఇంచు దాల్చిన చెక్క వేసి సన్నని సెగమీద వేయించాలి. -మసాలాలు సగంపైన వేగిన తర్వాత అందులో పత్తర్ పూల్(రాతి పువ్వు)కొద్దిగా వేసి వేయించాలి. -తర్వాత వీటన్నింటిని మిక్సీ గిన్నెలో వేసి అందులో కొంచెం అల్లం, 7 వెల్లుల్లి రెబ్బలు కూడా వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేయాలి. -తర్వాత స్టవ్ మీద బాండీపెట్టి 4 టేబుల్ స్పూన్ ఆయిల్ వేడి చేసి అందులో నానబెట్టిన పనస ముక్కలను వేయండి. అవి మెత్తబడి లైట్ గోల్డెన్ బ్రౌన్ కలర్ లోకి వచ్చేదాకా వేయించి తీసి పక్కనపెట్టుకోండి. దీనికి 5 నిమిషాల టైం పడుతుంది. -తర్వాత స్టవ్ మీద అడుగు మందంగా ఉండే గిన్నెలో 5 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి అది వేడయ్యాక అందులో 1 టీస్పూన్ జీలకర్ర, 4 లవంగ మెగ్గలు, 1 ఇంచు దాల్చిన చెక్క, 4 దంచిన యాలకలు,2 స్టార్ అనాస వేసి వేయించి అందులో పొడవుగా,సన్నగా చీరిన 200 గ్రాముల ఉల్లిపాయలు, 4 పొడవుగా చీరిన పచ్చిమిర్చి,కొద్దిగా ఉప్పు వేసి మూతపెట్టి వేయించుకోండి -ఉల్లిపాయలు మెత్తబడిన తర్వాత అందులో రాత్రంతా నానబెట్టిన అరకప్పు డబుల్ బీన్స్ వేసి మగ్గనివ్వాలి. -తర్వాత అందులో 1 టమాటో తరుగు, కొద్దిగా కొత్తిమీర తరుగు, కొద్దిగా పుదీనా తరుగు, ఒకటిన్నర టీస్పూన్ కారం, అర టీస్పూన్ పసుపు, 50%ఎశ్రీ% నీరు పోసి మెత్తం కలపండి. -తర్వాత అందులో ముందుగా గ్రైండ్ చేసి ఉంచిన మసాలాల పేస్ట్ వేసి కొద్దిగా నీళ్లు కూడా పోసి నీరు పైకి తేలేంతవరకు ఉడికించాలి.

# సినిమా న్యూస్



## అఖండ2 ట్రైలర్ పై అంచనాలు పెంచేసిన తమన్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా వస్తోన్న తాజా సినిమా అఖండ2 తాండవం. బోయపాటి శ్రీను ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. టాలీవుడ్ లో బాలయ్య- బోయపాటి కాంబినేషన్ కు ఉన్న క్రేజ్ తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్ లో ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నీ ఒకదాన్ని మించి మరొకటి హిట్ అవడంతో అఖండ2 పై అందరికీ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా బోయపాటి ఈ సినిమాను తెరకెక్కించారు. ఇప్పటికే అఖండ2 సినిమా పలు విషయాల్లో వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ అఖండ సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖండ సినిమాకు వచ్చిన క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని అఖండ2ను పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్ ను భారీ స్థాయిలో ప్లాన్ చేసిన మేకర్స్ ఆల్రెడీ ముంబైలో ఫస్ట్ సింగిల్ తాండవంను, వైజాగ్ లో సెకండ్ సింగిల్ జాజికాయ ను రిలీజ్ చేసి ఆడియన్స్ నుంచి భారీ రెస్పాన్స్ ను అందుకోవడంతో పాటూ దేశ వ్యాప్తంగా సినిమాపై ఉన్న బజ్ ను పెంచుతున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా అఖండ2 ట్రైలర్ ను ఇవాళ నవంబర్ 21 సాయంత్రం రిలీజ్ చేయనున్నట్టు అనౌన్స్ చేసిన సంగతి అందరికీ తెలుసు. అఖండ2 ట్రైలర్ పై తమన్ పోస్ట్ అఖండ2 టీజర్, సాంగ్స్ కు విపరీతమైన రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో అందరూ ఈ ట్రైలర్ కోసమే వెయిట్ చేస్తుండగా, ట్రైలర్ గురించి సినిమా మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఓ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఇప్పుడే అఖండ2 ట్రైలర్ కు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పూర్తైందని, ట్రైలర్ బ్లాస్ ఓ బ్లాస్, ఓం నమః శివాయ, ఇది బాలయ్య గారి మాస్ అంటూ ఓ పోస్ట్ చేయగా, ఫ్యాన్స్ ఈ అప్డేట్ విని ఫుల్ ఖుషీ అవుతున్నారు. అఖండ సినిమాకు తన బీజీఎంతో స్పీకర్లు పగలకొట్టిన తమన్, ఈ సినిమాకు దాన్ని మించిన అవుట్‌పుట్ ఇస్తానని ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పగా, ట్రైలర్ రిలీజ్ సందర్భంగా చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది.


## కీర్తి సురేష్ భర్త సినిమా అంటే లగెత్తడమే!

మలయాళ బ్యూటీ కీర్తి సురేష్ కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీలో ఛాన్సులందుకుంటూ బిజీగా ఉంది. ఈ మధ్య టాలీవుడ్ కంటే బాలీవుడ్ పై దృష్టిపెట్టి పని చేస్తోంది. నటిగా అక్కడ బిజీ అవ్వాలని సీరియస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఓ సినిమా కూడా చేసింది. కొన్ని సినిమాలు లైన్ లో ఉన్నాయి. అలాగే వెబ్ సిరీస్ ల్లో కూడా అవకాశాలు అందుకుంటోంది. కెరీర్ పరంగా అమ్మడికి ఢోకా లేదు. కొత్త భామలెవరు కూడా కాంపిటీషన్ లో లేకపోవడం సమంత లాంటి నటి కూడా హిందీ కి వెళ్లిపోవడంతో? టాలీవుడ్ లో ఇంకాస్త స్పేస్ ఏర్పడింది. సమంత అవకాశాలు కీర్తి అందుకోవడానికి అవకాశం కనిపిస్తోంది. మాలీవుడ్ లో కూడా అవకాశాలు వస్తున్నాయి. కానీ అక్కడంత సీరియస్ పనిచేయడం లేదు. భారీ స్పాన్ ఉన్న చిత్రాలపైనే దృష్టి పెట్టి పని చేస్తోంది. అలాగే అమ్మడు గత ఏడాది వివాహంతో ధాంపత్య జీవితంలోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. తన చిన్న నాటి స్నేహితుడు ఆంటోనీ తట్టెల్ ని ప్రేమ వివాహం చేసుకుంది. ఇతడు బిజినెస్ రంగంలో ఉన్నాడు. సినిమాతో ఎంత మాత్రం సంబంధం లేదు. కానీ చిత్ర పరిశ్రమలో మాత్రం మంచి పరిచయలున్నాయి. బాలీవుడ్ లో కూడా చాలా కాంటాక్ట్స్ ఉన్నాయని చెబుతారు. దీంతో ఆ పరిచయాలతో హబ్బీని కీర్తి సినిమాల్లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేసిందా? అంటే అవుననే తెలుస్తోంది. అయితే ఆంటోనీ సినిమాలంటే మాత్రం తనకు దూరంగా పారిపోతాడని తెలిపింది. సినిమాలు చూడటం వరకూ ఒకే గానీ..వాటిలో నటించడం అంటే ఇబ్బందిగా ఫీలవుతాడని అంటోంది.



భవిష్యత్ లో భర్తతో కలిసి నటించే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు గానూ కీర్తి సురేష్ అలా బధులిచ్చింది. రివాల్వార్ రీటా చిత్రాన్ని భర్తతో కలిసి చూసానని తెలిపారు. నిజానికి కీర్తి కెరీర్ ఇలా టర్నింగ్ తీసుకుంటుందని ఊహించలేదు. మహానటి తర్వాత స్టార్ లీగ్ కాయమనుకుంటే? అమ్మడు వచ్చిన గొప్ప అవకాశాలు ఎన్నో వదులుకుంది. సావిత్రి మత్తులో నుంచి బయట డటానికి చాలా సమయం పట్టింది. ఈ క్రమంలో గ్లామర్ పాత్రల్లో నటించాలని ఎన్నో అవకాశాలు వచ్చినా? నో చెప్పింది. దీంతో దర్శక, నిర్మాతలు అమ్మడిని దూరం పెట్టారు. అటుపై కొన్ని నెలలకే వాస్తవాన్ని గ్రహించింది. అలా ఉంటే అవకాశాలు రావని గుర్తించిన అమ్మడు వెంటనే ఆలోచనా విధానం మార్చింది. గ్లామర్ పాత్రలకు ఒకే చెప్పడం మొదలు పెట్టింది. దీంతో పాటు వచ్చిన ఏ అవకాశానికి నో చెప్పలేదు. ఈ క్రమంలోనే మనటిగా మళ్లీ బిజీ అయింది.


## ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..!



మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె భారీ పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది. హిందీలో ఇంకా సరైన బ్రేక్ దక్కనప్పటికీ ఆమెకు వరుస సినిమా ఆఫర్లు వస్తున్నాయి. ఇక టాలీవుడ్‌లో మృణాల్ ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె వద్దకు వారానికి ఒక నిర్మాత వెళ్తూనే ఉన్నాడట. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న మృణాల్ ఠాకూర్ త్వరలోనే డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అదే కాకుండా అల్లు అర్జున్-అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాలోనూ మృణాల్ ముఖ్య పాత్రలో కనిపించబోతుంది. ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా... ఇప్పుడు బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. తీవ్రమైన ఒడిదొడుల మధ్య కెరీర్ సాగించింది. 2012లో బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఆ సమయంలో అరకొర పారితోషికంతో చాలా ఇబ్బంది పడింది. అయినా నిరుత్సాహం చెందకుండా మంచి ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే వచ్చిందట. బుల్లి తెరపై వచ్చిన గుర్తింపుతో సినిమా ఇండస్ట్రీలో 2014లో ఎంట్రీ ఇచ్చింది. హలో నందన్ అనే చిన్న మరాఠి సినిమాలో నటించడం ద్వారా మృణాల్ ఠాకూర్ వెండి తెరకు పరిచయం అయింది. 2014లో మూడు సినిమాలతో వచ్చినా ఏ ఒక్కటి మృణాల్‌కి కమర్షియల్ బ్రేక్ తెచ్చి పెట్టలేదు. అయినా కూడా హీరోయిన్‌గా తన ప్రయత్నాలు చేయడం మాత్రం మానలేదు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ ఎక్కడ తగ్గకుండా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ బిజీగా... సాధారణంగా ఒక హీరోయిన్ లేదా మరెవ్వరైనా ఒకటి రెండు ప్రయత్నాలు చేసి, కొన్ని సంవత్సరాల వరకు ప్రయత్నించి వెనక్కి తిరిగి వెళ్లి పోతారు. కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం వరుస ఫెయిల్యూర్స్ వచ్చినా వెనక్కి తగ్గలేదు. అందుకు చాలా పెద్ద కారణం ఉందని ఇటీవల మృణాల్ ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీలో పట్టు వదలని విక్రమార్కుడిగా ప్రయత్నాలు చేయడానికి కారణం కసి, కోపం అంటూ తన అమ్మకు జరిగిన ఒక అవమానంను గుర్తు చేసుకుంది. బంధువుల్లో కొందరు మా ఫ్యామిలీని చాలా చిన్న చూపు చూసేవారు. ముఖ్యంగా ఒక సారి అమ్మ బంధువులు కారు ఎక్కేందుకు ప్రయత్నించిన సమయంలో తిరస్కరణకు గురి అయింది. అప్పుడే నాకు చాలా బాధ అనిపించింది. ఆ సమయంలోనే నేను అమ్మకు సముచిత గౌరవం దక్కే విధంగా చేయాలని నిర్ణయించుకున్నాను, అందుకే ఇండస్ట్రీలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టపడి నిలిచాను అంది. సీతారామం సినిమాతో మృణాల్ స్టార్‌డం.. ఇప్పుడు తన ఫ్యామిలీ మొత్తంలో అత్యంత ఖరీదైన కారు ఉన్నది తనకే అని, అమ్మ ఇప్పుడు ఆ ఖరీదైన కారులో తిరుగుతూ ఉంటే చాలా గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న ఫీల్ కలుగుతుంది అన్నట్లుగా మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ అవుతోంది. మృణాల్ తన అమ్మపై ఉన్న ప్రేమతో, ఆమెను ఫ్యామిలీలో గర్వించే విధంగా చేయడం కోసం తాను చాలా కష్టపడింది. దాదాపు పదేళ్ల పాటు హిట్ లేకున్నా, ఆఫర్ల కోసం వెతుక్కుని మరీ మృణాల్ ఠాకూర్ సినిమాలు చేస్తూ వచ్చింది. తెలుగులో ఈమె సీతారామం చేసే వరకు హిందీలో చాలా సినిమాలు చేసినా కనీసం ఇండస్ట్రీ వర్గాల వారు ఈమెను గుర్తించే స్థాయిలో హిట్ పడలేదు. దాంతో మృణాల్‌కి కచ్చితంగా మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా సీతారామం అంటారు. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు ముందు ముందు ఆమెకు మరింత భారీ విజయాలను అందిస్తాయనే విశ్వాసం వ్యక్తం అవుతోంది.

## ఎట్టకేలకు గుడ్‌న్యూస్ చెప్పిన రాజా సాబ్ టీమ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్న సినిమా ది రాజా సాబ్. హార్రర్ మూవీస్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ పలు కారణాల వల్ల ఎన్నో సార్లు వాయిదా పడుతూ ఆఖరికి జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్నప్పటికీ ఇంకా ఈ సినిమా ప్రమోషన్స్ ను మొదలుపెట్టకపోవడంతో ఫ్యాన్స్ టెన్షన్ పడుతూ వచ్చారు. ఈసారైనా చెప్పిన డేట్ కు సినిమా రిలీజవుతుందా లేదా అని అనుమానపడిన వారు కూడా ఉన్నారు. అయితే వారందరి అనుమానాలకు చెక్ పెడుతూ మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ ను అనౌన్స్ చేశారు. రాజాసాబ్ నుంచి ఈ ఫస్ట్ సింగిల్ ప్రభాస్ బర్త్ డే రోజునే రిలీజ్ కానుందని అన్నారు. కానీ తెలియని కారణాల వల్ల అప్పుడు ఆ సాంగ్ రిలీజవలేదు. నవంబర్ 23న రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ మళ్లీ తర్వాత కూడా అదుగో ఫస్ట్ సింగిల్ ఇదుగో ఫస్ట్ సింగిల్ అన్నారు తప్పించి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. అయితే ఇప్పుడు మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ గురించి ఓ కీలక అప్డేట్ ఇచ్చారు. రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ నవంబర్ 23వ తేదీన రిలీజ్ కానున్నట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేసింది. ఈ సాంగ్ లో



ప్రభాస్ స్టైల్, రెబల్ సాబ్ స్వాగ్, రాజా సాబ్ వైబ్ తో పాటూ తమన్ మ్యూజికల్ మ్యాజిక్ కూడా ఉంటుందని డైరెక్టర్ మారుతి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నవంబర్ 23న ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసి, ఆ తర్వాత వరుసగా మిగిలినసాంగ్స్ ను కూడా రిలీజ్ చేయాలని, సినిమా ను కూడా డిసెంబర్ 25 నాటికల్లా ఫస్ట్ కాపీని రెడీ చేసి, ఇకపై పూర్తి స్థాయి ప్రమోషన్స్‌ను నిర్వహించి, రాజా సాబ్ ను గ్రౌండ్ లెవెల్ ఆడియన్స్‌కుకూడారీచ్ అయ్యేలాచేయాలనిమేకర్స్ భావిస్తున్నారట.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com